TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 44 | 6- 5 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-





# రాజ్యాంగంపై విధ్వంస కుట్ర

రిజర్వేషన్లు రద్దు చేస్తారు

- ప్రజల హక్కులను కాలరాస్తారు
- మోదీ పాలనలో పేదలకు నష్టం
- కార్పొరేట్ కంపెనీలకే లాభం
- ₹16 లక్షల కోట్లు మాఫీ చేశారు
- రైతుల రుణాలు మాఫీ చేయలేదు
- రైతులను సోమరులుగా మారుస్తామా?
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఇస్తున్నాం
- దేశవ్యాప్తంగా కూడా ఇలాగే అమలు చేస్తాం
- నిర్మల్ జనజాతర సభలో రాహుల్ గాంధీ
- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ :** రాజ్యాంగం, ప్రజల హక్కుల పరిరక్షణకు, రాజ్యాంగ విధ్వంసానికి మధ్య ఈ ఎన్నికల్లో యుద్ధం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో ఆదివారం జరిగిన జనజాతర సభలో ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా రెండు కూటముల మధ్య యుద్ధం జరుగుతోందని, ఇందులో రాజ్యాంగం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాడుతుంటే. రాజ్యాంగాన్ని సర్వనాశనం చేసే కూటమి మరో వైపు కుట్ర చేస్తోందన్నారు. రాజ్యాంగంతో ప్రజలకు సకల హక్కులు లభిస్తుంటే, బీజేపీ మాత్రం రాజ్యాంగాన్ని మార్చేస్తాం అంటోందని, అదే జరిగితే రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తారని రాహుల్ హెచ్చరించారు. దేశంలోని దళితులు, గిరిజనులు, బడుగులు, బలహీన వర్గాలు, మైనార్టీల హక్కుల్ని కాలరాసేందుకు బీజేపీ కూటమి కుట్ర చేస్తోందన్నారు.

**సంపన్నుల కోసమే మోదీ..**

సంపన్నుల కోసమే ప్రధాని మోదీ పని చేస్తున్నారని, కార్పొరేట్ కంపెనీలకు ₹16 లక్షల కోట్లు మాఫీ చేశారని, ఇందులో ₹ 25 000 కోట్లు ప్రజలందరికీ ఇవ్వవచ్చని రాహుల్ అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షలకు లక్షల కోట్లు ధారాదత్తం చేస్తూ.. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామంటే.. రైతులను సోమరులను తయారు చేస్తున్నామని కాంగ్రెస్ పై నిందలు వేస్తున్నారని, మరి కొద్ది మంది ధనికులకే ప్రయోజనం కల్పిస్తున్న ఈ డబ్బు 130 కోట్ల పేదల డబ్బన్నారు. అందుకే. ఈ తంతునే మార్చాలను కున్నామని రాహుల్ అన్నారు.

**తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలు..**

తెలంగాణలో తాము ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మహిళల ఖాతాల్లో నెలకు ₹2500 చొప్పున జమ చేస్తున్నామని, ప్రతి మహిళకు ఏడాదికి ₹30,000 లబ్ధి చేకూరుతుందని, ₹10 లక్షల ఆరోగ్య బీమా, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం.. ఈ ఆరు పథకాలను యావత్ భారత ప్రజలకు అందిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 ఏళ్ల ఎన్నికల చరిత్రలో ఆదిలాబాద్ జిల్లానుంచిఏ ఒక్క మహిళకు పోటీ చేసే అవకాశం రాలేదన్నారు. పార్లమెంటులో పోరాడేందుకు గోండు బిడ్డను తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ నిర్ణయం తీసుకున్నారని, ఆత్రం సుగుణక్కకు అవకాశం ఇచ్చారన్నారు. ఆమెకు రాజకీయ వారసత్వం లేదు. భూపోరాటాలు చేసిన కోమరం భీం స్ఫూర్తితో గెలిపించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**దత్తత తీసుకుంటా.. అభివృద్ధి చేస్తా**

ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుందని సీఎం రేవంత్ అన్నారు. లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని, సిమెంట్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, రైతులను ఆదుకుంటామని అన్నారు. రైతు భరోసా అందలేదని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు చెబుతున్నారు.. ఈనెల 9లోపు రైతులందరికీ రైతు భరోసా నిధులు వేస్తాం అన్నారు. రుణమాఫీ చేస్తాం.. ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా ఆగస్టు 15లోపు ₹2లక్షలు రుణమాఫీ చేస్తాం అని రేవంత్ స్పష్టంచేశారు.

**తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చింది..**

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలు అమలు కాలేదని కేసీఆర్ అంటున్నారు. సినిమా పరిశ్రమ తెలుసు కదా.. చీర కట్టి ఆర్టీసీ బస్సు ఎక్కు.. టిక్కెట్టు అడిగితే ఆరు పథకాలు అమలు చేయనట్టే.. అని ఎద్దేవా చేశారు. ఇక.. తెలంగాణకు ఏమి ఇచ్చారని బీజేపీని ప్రశ్నించారు. గాడిద గుడ్డు ఇచ్చారు.. ప్రధాని మోదీ ఏమి తెచ్చిండు. గాడిద గుడ్డు తెచ్చిండు.. మరీ బీజేపీకి కర్రు కాల్చి వాత పెడదామా? అని ప్రజలను సీఎం రేవంత్ ప్రశ్నించారు.




# రాహుల్‌గాంధీవి పచ్చి అబద్ధాలు

- మహిళలకు 2,500 ఇచ్చామనడం హాస్యాస్పదం
- సింగరేణిని అదానీకి కట్టబెట్టేందుకు రేవంత్ యత్నాలు
- హైదరాబాద్‌కు మోదీ సర్కార్ చేసిందేమిటి?
- మల్కాజిగిరి, సికింద్రాబాద్ రోడ్డుషోలలో కేటీఆర్

**హైదరాబాద్ :** రాష్ట్రానికి వచ్చిన రాహుల్‌గాంధీ నిర్మల్ సభలో పచ్చి అబద్ధాలు చెప్పారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,500, పింఛన్ రూ.4 వేలు ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదని దుయ్యబట్టారు. రాహుల్‌గాంధీ అమాయకుడు అని, ఇక్కడి కాంగ్రెస్ నేతలు రాసిచ్చింది చదివారని పేర్కొన్నారు. అసలు రేవంత్‌రెడ్డి ఎన్నికలు అయ్యాక కాంగ్రెస్‌లో ఉంటాడో, ఉండడో చూసుకోవాలంటూ రాహుల్‌గాంధీకి హితవు పలికారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, సికింద్రాబాద్ అభ్యర్థి టీ పద్మారావుగౌడ్‌కి మద్దతుగా ఆదివారం ఆయన ఎల్బీనగర్, ఉప్పల్, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో రోడ్‌షో నిర్వహించారు. కర్మన్‌ఘాట్, ఉప్పల్‌క్రాస్‌రోడ్, ముషీరాబాద్, రాంనగర్ క్రాస్‌రోడ్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌ల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలను తక్కువ అంచనా వేసి రాహుల్‌గాంధీ అబద్ధాలు చెప్పారని విమర్శించారు. జనవరి నుంచి ఒక్కో మహిళకు రూ.10 వేలు, పింఛన్‌దారులకు రూ.16 వేలు, లక్షన్నర ఆడబిడ్డలకు లక్షన్నర తులాల బంగారం బాకీ ఉన్నారని పేర్కొన్నారు.

# దేశంలో రిజర్వేషన్ మార్చే ప్రసక్తి లేదు : అమిత్ షా




తెలంగాణలో ప్రతి ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ పెంచుకుంటోందని, ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 10 కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని కాబోతున్నారని, వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని అమిత్ షా జోస్యం చెప్పారు. ఆదిలాబాద్?లోని కొమురంభీం జిల్లా కాగజ్?నగర్ లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన అమిత్ షా ప్రసంగించారు.రిజర్వేషన్లపై నా వీడియోను సీఎం రేవంత్ రెడ్డి మార్ఫింగ్ చేశారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్ మార్చే ప్రసక్తి లేదని, ఇది మోడీ గ్యారంటీ అంటూ భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓవైసీకి భయపడుతాయి.. రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీ వల్లే సాధ్యమని సంచలన వ్యాఖ్యలు చేశారు.పదేండ్లు బీఆర్ఎస్ అవినీతి జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ అవినీతి చేస్తోంది. కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చుకుంది. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయలేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. గతంలో పేపర్ ఫ్యాక్టరీ ఉండేది, అది కూడా మూతపడిందని అమిత్ షా అన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి గిరిజనులు, ఆదివాసీ, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

# రాజధాని లేకుండా చేశారు

## ఆ ఘనత వైఎస్ జగన్‌దే

- కేంద్రం అమరావతే రాజధాని అంటోంది
- నాశనం చేసిన జగన్‌ని ఇంటికి పంపుదాం
- హంద్రీ నీవా పూర్తి చేసి సాగునీరు ఇస్తాం
- నధుల అనుసంధానంతో గోదావరి నీళ్లు తెస్తాం
- భూములను దోచుకున్న జగన్
- ల్యాండ్ టైటిలింగ్ ద్వారా కొల్లగొట్టాలని చూశాడు
- ధర్మవరంలో జగన్‌పై మండిపడ్డ చంద్రబాబు



మూడు రాజధానుల పేరిట ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఆరోపించారు. కేంద్రం కూడా రాజధాని అమరావతే ఉంటుందని మరోసారి స్పష్టం చేసిందని, అమరావతిని కేంద్ర సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భారతదేశంలోనే నంబర్ వన్ రాజధానిగా నిర్మించితీరుతానని పేర్కొన్నారు. అమరావతిని నాశనం చేసిన జగన్‌ను ఇంటికి పంపాల్సిందేనని వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో కూటమి అభ్యర్థుల తరుపున నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. రాయలసీమ ద్రోహి వైఎస్ జగన్ అంటూ మండిపడ్డారు. పోలవరం, హంద్రీనీవాని పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తామని, గోదావరి మిగులు జలాలను చివరి ఆయకట్టు వరకు తీసుకొస్తామని వెల్లడించారు. ల్యాండ్ టైటిలింగ్ ద్వారా ప్రజల భూములను దోచుకునేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు.



# రాష్ట్రంలో ఐదు రోజులపాటు వర్షాలు

సూర్యుడి భగభగలనుంచి ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రానున్న ఐదురోజులపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయింది. అయితే, కొన్ని జిల్లాల్లో వడగాలులు కూడా వీచే అవకాశం ఉన్నట్లు చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి సహా పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు పేర్కొంది.

# ఎన్.హెచ్. ఆర్.సి మరో ముందడుగు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూజారి సత్యనారాయణ
- హర్షద్వానాల మధ్య ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య
- ఊసరవెల్లులకు అవకాశమే లేదని స్పష్టం,భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా
- 6వ తేదీ సోమవారం నామినేషన్,పెద్ద ఎత్తున తరలిరావాలని శ్రేణులకు పిలుపు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:**
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) తరపున ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణ పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నది.హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉచత శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య,రాష్ట్ర కార్యదర్శి మాంచాలక్కాతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హన్మకొండ పట్టణంలోని మున్నూరు కాపు సంఘం సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో సబికుల హర్షద్వానాల మధ్య పూజరి సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం చేస్తున్న అనేక చర్యల ద్వారా పార్టీలను ప్రభుత్వాలను కదిలించిందని అన్నారు.ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలకు దూరంగా ఉన్న తమ NHRC సంస్థ పట్టభద్రుల ఎన్నికలలో పోటీ ఆనివార్యమని భావించి గెలిపే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని స్పష్టం చేశారు.సంఘాలను,సంస్థలను ఉపాధిగా మార్చుకుని అవినీతి అక్రమార్కులకు భజనలు చేసే బ్రోకర్ గాళ్లను,పదవుల కోసం పూటపుటకు రంగులు మార్చే ఊసరవెల్లులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని పట్టభద్రులైన విద్యావంతులకు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులకు,ప్రజాప్రతినిధులకు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య పిలుపునిచ్చారు.మేధావులైన విద్యావంతులు మా ఎన్ హెచ్ ఆర్ సి బలపరిచిన అభ్యర్థి పూజరి సత్యనారాయణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గెలుపు దిశగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సంస్థ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.హనుమకొండ పట్టణానికి చెందిన ఉన్నత విద్యావంతులు,సౌమ్యులు, సామాజిక ఉద్యమకారులు,రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పూజరి సత్యనారాయణ కల్మషం లేని వ్యక్తి అని,ప్రజా సమస్యల మీద పట్టున్న వ్యక్తి అని, పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అని తెలిపారు.వారిని చట్టసభలకు పంపడం చాలా అవసరమని పేర్కొంటూ వారిని భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని పట్టభద్రులైన అన్ని వర్గాల విద్యావంతులకు మేధావులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షురాలు,జోనల్ కన్వీనర్లు బాలినే లక్ష్మి,బేతు శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు పాక శ్రీనివాస్,మాదాసు మొగిలయ్య,గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి గోరపూడి భాస్కరరావు,వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవి కిరణ్,గ్రేటర్ నాయకులు గుణదల మురళీమోహన్,చిరంజీవి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉచత శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఇందిరా,అధికార ప్రతినిధి న్యాయవాది ఎర్రబెల్లి ఉషారాణి,జగన్మోహన్రావు,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి యశోద సభ్యులు నరేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం







## పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, నూకల బాల్రెడ్డి

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**
జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు యువ నాయకుడు, డైనమిక్ లీడర్, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ క్యాడర్లో నయా జోష్ నింపుతున్నారు.జనగామ డిసిసి జనగాం జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో పోచన్నపేట ,కట్కూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కిసాన్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నిడిగొండ శ్రీనివాస్ లు పాల్గొని, ఇంటింటికి వెళ్లి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా , హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు .కాంగ్రెస్ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజలు రాష్ట్రం నుండి కెసిఆర్ పరిపాలన తరిమికొట్టి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పట్టం కట్టారన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం రైతు రుణమాఫీ, వడ్ల కు మద్దతు ధరతో పాటు బోనస్, రైతుబంధు ఇస్తుందని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేస్తుందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి, చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహులు, పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్ల నాగుల వెంకట చారి, బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి, మల్లవరం అరవింద్ రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, దిడిగా రమేష్, పిట్టల శ్రీనివాస్ ,సిల్వర్ బిక్షపతి, మల్లయ్య , గుడుగుల సతీష్, కట్కూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ అభి గౌడ్, ప్రెసిడెంట్ బుల్లి అజయ్ కుమార్, జంగా లక్ష్మయ్య , గడిపి మధు, ముర్రోజు బుచ్చయ్య చారి ,మంగళ చంద్రయ్య, దుద్దెడ ఐలయ్య, తమ్మడి ఆంజనేయులు,నిడిగొండ శ్రీమణి చంద్ర ,దుల్మిట సంజయ్ నంద, బొడ్డు శ్రీకాంత్, ఏనుగులకుంట్ల ప్రశాంత్, ముసిని సుధాకర్, మరి కింది గణేష్, బొడ్డు శ్రీకాంత్ ,ముసిని అఖిల్ గౌడ్ ,పాషికంటి అఖిల్ ,బొడ్డు రమాకాంత్ ,మేక ఆంజనేయులు, మేక బొడ్డు అజయ్, తమ్మడి యుగంధర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి కౌలు రైతు మృతి

**మన సాక్షి గొంతుక /మొయినాబాద్ రూరల్**
మొయినాబాద్ మండలం లో కనకమామిడి గ్రామంలో గూడూరి విట్టలయ్య పోలం కంచె కృష్ణ /తండ్రి కంచె రామయ్య, వయస్సు 40 కౌలుకి తీసుకోని వరి సాగు చేస్తున్న క్రమంలో వరి పంటకు నీళ్లు పెట్టడానికి తన కుమారుడు జస్వంత్ తో కలిసి పోలం కి నీళ్లు పెట్టడానికి వెళ్లగా 11:00 సమయంలో స్టట్టర్ వద్ద మోటర్ పెట్టడానికి వెళ్లగా ప్రమాదషత్తు కరెంట్ షాక్ తగలాగానే చికిత్స కొరకు ఊట ఉటిన భాస్కర్ మెడికల్ హాస్పిటల్ కి తీసుకవెల్లగా డాక్టర్లు పరీక్షించగా తన భర్త కంచె కృష్ణ చనిపోయినట్లు ధ్రువీకరించారు అని పిర్యాదు దారు శ్రీమతి కంచె లావణ్య భర్త కంచె కృష్ణ వయస్సు 37.వృత్తి వ్యవసాయం. కులము ముదిరాజ్ ఇంటి నం :2-85 గ్రామం కనకమామిడి మొయినాబాద్ మండలము రంగారెడ్డి జిల్లా, పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ తెలిపారు .



# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి భారీ మెజార్టీ తో గేలిపిద్ధం

తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు





**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**
ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తుమ్మల యుగంధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలు కు అతిక నిధులు తెచ్చే సత్తా ఉన్న నాయకుడు రఘురామ్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఆనాటి నుండి నేటి వరకు ఇందిరా గాంధీ హయాంలో ప్రభుత్వ భూములను పంచిపెట్టడమే కాకుండా వైఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి చేపట్టిన భూపంపిణీ వంటి అభివృద్ధి పథకాలతో దళిత జాతులు అభివృద్ధి చెందాయి అని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్థ ప్రజా నాయకుడు రఘురామ్ రెడ్డి కి మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన కోరారు. దేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే 7 రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కరపత్రాలు పంచుతూ కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డి పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం యువ జన నాయకులు, మంగీలాల్ చౌవాన్ తదితరులు పాల్గొన్నారు

# మూడోసారి నరేంద్రమోదీ ప్రధానమంత్రి కావడం ఖాయం

- బీజేపీ తోనే దేశం అభివృద్ధి సాధ్యం
- భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగరడం తథ్యం
- బీజేవైయం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపికి డబుల్ డిజిట్ స్థానాలు ఖాయమని,బీజేపీ దూకుడును ఎవరు ఆపలేరని బీజేవైఎం నర్మెట్ట మండల ఉపాధ్యక్షులు బొల్లం అవినాష్ అన్నారు.దేశంలో ప్రతి ఇంటా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని ఆకాంక్షిస్తున్నారని దేశం విశ్వ గురు కావాలనే తపనతో ప్రధాని పని చేస్తున్నారని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్, టీఆర్ఎస్ పతనం మొదలైంది అన్నారు.సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల మీద లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వంద రోజుల్లో ఆరూ గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదని అన్నారు.తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే,పేదలకు న్యాయం జరగాలంటే అది బిజెపితోనే సాధ్యమన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.మండలంలోని ప్రతి బిజెపి కార్యకర్త బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# సుధీర్ కుమార్ గెలుపు కోసం గడప గడపకి ప్రచారం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
జనగామ జిల్లా స్టేషన్ ఘనపురం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు ఆదివారము రఘునాథపల్లి మండలం ఎర్రగడ్డ తండాలో మాజీ ఉప సర్పంచ్ నేతావత్ వీరన్న,ఇస్లావత్ భాస్కర్,ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కలిసి వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని గడప గడప ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని,ఇప్పుడు రైతుల పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో మనం గమనించాలి అని తెలుపుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

మన సాక్షి గొంతుక మే 4 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

-ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి.

-ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం.

-ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది.

-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక జరిగిన లక్ష పెళ్లిళ్లకు లక్ష తులాల బంగారం బాకీ పడింది.

-బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది.

ప్రజల మీద అధిక ధరలు మోపి జిఎస్టి వేసి నడ్డి విరిచింది. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేసింది.

-రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు.

-కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.

-ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.

రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.

-ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి.

-నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు.

-విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు.

-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్పాలి

-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ హ్పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. ఆదివారం పిఏపల్లి మండలం అజ్మపురం గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతు....ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి అని ఆయన కోరారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు



చేపిస్తాం అని అన్నారు.ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది. ప్రజల మీద అధిక ధరలు మోపి జిఎస్టి వేసి నడ్డి విరిచింది. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేసింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు అని ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి పిలుపునిచ్చారు. నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు అని అన్నారు.గేట్లు ఎత్తిన అంటే... ఎత్తల్సింది పార్టీ గేట్లు కాదు... ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి అని తెలిపారు.రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు అని అన్నారు.ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు.వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని... మాట తప్పారు.కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి ఆయన పిలపునిచ్చారు.ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి అని కోరారు. నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు అని అన్నారు.విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు ఆయన అన్నారు.కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు... ఎటూ పోయింది స్కూటీ అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెలుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు,మాజి సర్పంచ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్దన్, బొద్దుపల్లి మహేందర్, శ్రీను, వెంకటయ్య, కిషన్, శంకర్, వెంకటేష్,తదితరుల ఉన్నారు.

# శ్రీదేవి నర్సింగ్ హెూమ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్



మన సాక్షి గొంతుక మే 5 (ఖమ్మం ) ఎలాంటి మత విద్వేషాలు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించడం రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎన్ఎస్ టీ రోడ్డు శ్రీదేవి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇక్కడికి విచ్చేసిన స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులను ఉద్దేశించి రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి గౌడ్,మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, Ima president dr Narayanarao, ప్రముఖ వైద్యులు, వై ప్రసాదరావు,,రెహెనా బేగం,సురేష్ బాబు,జగదీష్ ఎటిక్ మక్కా శేఖర్ గౌడ్ ఎక్స్ కార్పొరేటర్ వడ్డబైన నరసరావుగౌడ్ శంకర్రావు గౌడ్ పోతగాని కృష్ణారావు గౌడ్ బోడపట్ల వెంకన్న గౌడ్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ చీమల సీతారాములు గౌడ్ పాలేరు ఇంచార్జ్ అశోక్ గౌడ్ రామచంద్రరావు గౌడ్ రత్నం గౌడ్, వెంకటాద్రి గౌడ్, మరికంటి వెంకట్ గౌడ్ అడ్వకేట్ వెంకట్ గౌడ్ కొండ వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మండుతున్న ఎండలు వడదెబ్బతో రెండు టన్నుల చేపలు మృతి


### మంచాల మండలం చిత్తాపూర్ చెరువులో దుర్ఘటన




మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

మండుతున్న ఎండలను తట్టుకోలేక రంగారెడ్డి జిల్లా మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలోని కామచెరువులో సుమారు రెండు టన్నుల చేపలు వడదెబ్బతో మృతి చెందాయి.దీంతో మత్స్యకారులు రోడ్డున పడి తీవ్రంగా నష్టపోయమని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన చేపలను రక్షిచుకునేందుకు బోరు మోటారు సహాయంతో చెరువులోకి నీటి వదులుతున్నారు.మత్స్యకారులను ప్రభుత్వం కూడ ఆదుకోని, నష్ట పరిహారం అందిచాలని కోరుకుంటున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. మే నెల మొదటి వారం లో రికార్డ్ స్థాయిలో హై టెంపరచర్స్ నమోదవుతున్నాయి. రాష్ట్రంపై తీవ్ర వడగాల్పులు ఉన్నాయని హైదరాబాద్ ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. 10 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని వెల్లడించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ నడుస్తోన్నట్టు తెలిపింది.

# జెఎస్కె ట్యూన్ లో విడుదలైన కవన తీగ పుస్తకావిష్కరణ కార్యక్రమం




మన సాక్షి గొంతుక/జనగామ : జె ఎస్ కె ట్యూన్ జనగామ అధ్వర్యంలో ఇటీవల యువ కవి చిలుమోజు సాయికిరణ్ కలం నుండి జాలువారిన కవన తీగ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం యూట్యూబ్ ఛానల్లో విడుదల చేశారు.కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ కవి యోచన ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త శాఖమూరి రవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.సుమారు గంట నిడివిగల కార్యక్రమం జెఎస్కె ట్యూన్ లో విడుదల చేశామని చిలుమోజు సాయికిరణ్ తెలిపారు. ప్రతి ఒక్కరు వీక్షించాలని కొరారు.

# కర్కపట్లలో వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

## కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తున్న బిఆర్ఎస్ నాయకులు



గజ్వేల్,మర్కుక్,మే,05,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని,గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,ఎంపీపీ పాండు గౌడ్,జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో గజ్వేల్ కు ఉన్నత స్థాయి గుర్తింపు తీసుకువచ్చింది ముమ్మాటికి కెసిఆర్ అని,అలాంటి కెసిఆర్ మన అభివృద్ధికై ప్రశ్నించే గొంతుకగా ఉన్నత చదువులు చదివిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డిని నియమించాడు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపే నైతిక బాధ్యత మనందరిపై ఉందని గ్రామ ప్రజలను కోరారు.దేశంలో గజ్వేల్ కు గుర్తింపు తీసుకువచ్చిన కెసిఆర్ కు ఈ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. 100 కోట్ల ట్రస్టుతో వెంకట్రామిరెడ్డి ప్రజలకు సేవ చేయడానికి మన ముందుకు వస్తున్నాడని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు నవీన్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాజ నర్సింలు,బింగి లక్ష్మణ్,యూత్ అధ్యక్షులు నవీన్,నాగరాజు,రాళ్ల బండి బాలకృష్ణ,బింగి నరసింహులు,వర్గంటీ రవి, బాలరాజు,మునిగడప నరేష్,భీమరి కనకరాజు,చింతకాయల రాజు,బాలరాజు,బింగి వెంకటేష్,కోమటి సాయి, రమేష్,అరవింద్,మైసూర్ కృష్ణ,దిలీప్,బ్యాగరీ రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం...

-ఇంటింటి ప్రచారంలో కౌన్సిలర్ ఆయిల్ కుమార్

- ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం ..




మన సాక్షి గొంతుక /మే 05(రంగా రెడ్డి జిల్లా బ్యూరో)

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, భారీ మెజారిటీతో గెలిచేందుకు, శంషాబాద్ 6వ వార్డ్ ఇంటింటి ప్రచారంలో శంషాబాద్ కౌన్సిలర్ వై.కుమార్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .ఇంటింటి ప్రచారంలో కారు ప్రచారం కొనసాగుతుంది. రాష్ట్ర ప్రజలు సైతం కెసిఆర్ ను కోరుకుంటున్నారని కౌన్సిలర్ ఆయిల్ కుమార్ అన్నారు.శంషాబాద్ మున్సిపాలిటీ లోని 6వ వార్డులలో ఆరో వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఏంపి కాసాని జ్ఞానేశ్వర్ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ ఓటర్లను కోరారు. బిజెపి, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉచిత బస్సు తప్ప మరి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న రాష్ట్రం కాంగ్రెస్ అధికారంలో కీ వచ్చిన వెంటనే కరువు తండావిస్తుండన్నారు. దీనితో రాష్ట్ర ప్రజలు, రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాల్సిన భాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులుబొబ్బిలి దీపక్, రవి గుప్తా, రాహుల్ అప్ప,పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి, నర్మెట్ట

మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం రోజున ఆంజనేయ స్వామి గుడిలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి అనంతరం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీల పథకాల తో పాటు మరెన్నో పథకాలు అమల్లోకి రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే పేద ప్రజల్లో వెలుగు నిండుతాయని అన్నారు. భువనగిరి ఎంపీ ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్యా జయరాం నాయక్, నర్మెట మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, గొల్లపల్లి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై వికలాంగుల ర్యాలీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని జిల్లా కేంద్రంలో వికలాంగుల త్రీ వీలర్ మోటార్ వెహికల్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకీ ముఖ్య అతిథి లుగా వికలాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అద్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్ మాట్లాడుతూ పెరిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయం అని అందుకే పెరికల కి మద్దతు కాంగ్రెస్ కే అని అన్నారు. తెలంగాణ వికలాంగుల వేదిక అధ్యక్షులు మేకల సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగుల పై వివక్షను తొలగించడానికి కాంగ్రెస్ మేనిఫెస్టో లో వికలాంగులకు ప్రత్యేక హామీలు ఇచ్చారని చెప్పారు. పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేట్ అద్యక్షుడు కోట మల్లికార్జున్ రావ్ తో పాటు వికలాంగులనాయకులు వడగం ఆంజనేయులు,సీటకోడూరు ఐలేష్,దామెర రమేష్,లకావత్ నరసింహ,స్వరూప,మట్టి కిషన్,పెండ్యాల ఆంజనేయులు, సత్యనారాయణ, రావుల సత్యనారాయణ,మంద ఎల్లయ్య,లకావత్ శ్రీనివాస్,వెంగలి నాగేష్,ఉల్లంగుల సర్వయ్య,వికలాంగులు పాల్గొన్నారు.

## అచ్చాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



గజ్వేల్,మర్కుక్,మే,05,మనసాక్షి గొంతుక

మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని అచ్చాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామాల్లో నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను ఐదు పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దేనని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి పథకాలు అమలవుతున్నాయని ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకంతోని మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భారీ ఎత్తున ఓట్లు వేసి నీలం మధు ను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాకీర్తి బాబు రమేష్, ధనియాలా,బూరుకలా కనకయ్య,కొము స్వామి, కొము కృష్ణ,కాటికే నరేంద్ర, నాకీర్తి దేవీందర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక చేయుత



మన సాక్షి గొంతుక మే 05(చెన్నూర్)

చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి పట్టణంలోని 20 వార్డ్ కి చెందిన మామిడాల పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకుల దృష్టికి రావడంతో వారు తమ వంతు తోచిన సహాయాన్ని అందించడం జరిగింది. 25 కిలోల రైస్ బ్యాగ్ నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవదల్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఆఫీస్ రెహమాన్ యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేవెల్లి శ్రీకాంత్ మందమర్రి యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి నయీమ్ నాయకులు రాంబాబు అయిదా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

గజ్వేల్,మర్కుక్,మే,05,మనసాక్షి గొంతుక

మర్కుక్ మండల కేంద్రం నుండి డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అధ్యక్షతన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్కుక్ మాజీ సర్పంచ్ నర్సింలు. తనతో పాటు 30 మంది బిజెపి పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతనంగా చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ నీలం మధు గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తండా కనకయ్య గౌడ్,మర్కుక్ గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి,గుండ శంకర్,మోర్సు శ్రీనివాస్ రెడ్డి,కర్రోల్ల శ్రీనివాస్,శివ్వగల్ల బిక్షపతి,గద్దల శ్రీనివాస్,ఉల్లి గడ్డల దేవి,గర్జకుంట శ్రీనివాస్,ఎల్లం,క్రిష్ణ, బిక్షపతి,యాదయ్య,మస్కురి, మల్లేష్,శ్రీనివాస్,గణేష్,గర్జకుంట జయరాజ్,రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

### నిర్వహించిన శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని టిఆర్ఎస్ నాయకులు ప్రజా నాయకుడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ లో మున్సిపాలిటీ, బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ గణేష్ గుప్తా, మునిసిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్స్ కోఆప్షన్ మెంబర్స్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన శంషాబాద్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు





రాజేంద్ర నగర్ :మే 05(మన సాక్షి గొంతుక

శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని టిఆర్ఎస్ నాయకులుప్రజా నాయకుడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా బాణా సంచారలు పేలుస్తూ శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. శంషాబాద్ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ , ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ నీలామోహన్ నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ , ఎంపీటీసీ ఎంపీటీసీ గడ్డమీది యాదగిరి , మాజీ ఉప సర్పంచ్ ఆనెగోని స్వరూప గౌడ్ , నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగోని శ్రీకాంత్ గౌడ్ , గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సహదేవ్ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూరులో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో వర్షం కురిసింది. ఈక్రమంలో దాసరి అజయ్(25) పిడుగుపాటుతో మృతిచెందాడు. అతడితో పాటు ఆవు,లేగదూడ మృతిచెందాయి. దీంతో కోడూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రెండు భారీ సెల్లార్లు అనుమతికి మించి అంతస్తులు

## నిర్మాణం మొదట్లోనే ట్విట్టర్, గ్రీవియస్, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం



**మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం పరిధి  లో టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి హద్దు అదుపు లేకుండా పోతుంది, అని ప్రజలు అంటున్నారు. ఎంతోమంది ఉద్యోగులు వ్యాపారులు చిరు వ్యాపారులు ఇక్కడ ప్లాట్లు తీసుకుని నిర్మాణం చేసే క్రమంలో టౌన్ ప్లాన్ అధికారులు ప్రజలకు టీఎస్ బిపాస్  నిబంధనలు తెలియపరిచి  ఈ విధంగా నిర్మాణం కొనసాగించాలని ప్రజలకు తెలియజేసేది పోయి , అంతేకాకుండా నిర్మాణం కొనసాగే మొదటి దశలోనే నిర్మాణం పై లోపాలు ఉంటే దాని తెలియపరచి ప్రజలకు అవగాహన చెప్పాల్సింది పోయి . పైగా పర్మిషన్ కొరకే వచ్చినప్పుడు అలాగే వారు నిర్మించుకునే క్రమంలో  అధికారులు ఏమీ కాదు నేను చూసుకుంటా అని  మభ్య పెట్టి నిర్మాణం పూర్తి అయ్యే క్రమంలో వారిని లక్షల్లో డిమాండ్ చేస్తున్నారని అనేక ఆరోపణలు ప్రజల్లోంచి రావడం జరుగుతుంది. ఇలాంటిదే  గాజులరామారం రామీకి రెసిడెన్సి పక్కన కొనసాగుతున్న రెండు సెల్లార్లు. ఈ నిర్మాణ లోపాలు సెల్లార్లు, అనుమతికి మించి రెండు అంతస్తులు, మరియు సెట్ బాక్స్ పాటించకపోవడం  వీటి పైన మొదట నిర్మాణం దశలోనే ట్విట్టర్, గ్రీవియస్, రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా , అధికారులకు ముడుపులకు ఆశపడి నామమాత్రపు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు, ఈ విధంగా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వత్తాసులు పలుకుతే భవిష్యత్తులో నిర్మాణ లోపంపై అసాంఘిక సంఘటనలు జరిగిన నష్టపోయేది స్థానిక ప్రజలు అదే కాకుండా ప్రభుత్వ ఖజానా కు లక్షల్లో గండి పడే విధంగా అధికారులు వ్యవహరించడం  ఈ అధికారులపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారొ పై అధికారులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నదని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



# నర్వ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ప్రచారం

## -గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం.నర్వ గ్రామ బూత్ ఇంచార్జి ఆగిడి లింగన్న



**మన సాక్షి గొంతుక మే 05(చెన్నూర్)**
చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలం నర్వ గ్రామం లో బూత్ ఇంచార్జి ఆగిడి లింగన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఇంటింటా నిర్వహించారు.ఈ నెల మే 13 న జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా  ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాగమకుమార్,కామెర్ ప్రవీణ్,జాడి శ్రీనివాస్,రామగిరి వెంకటేష్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ నాయకులు ప్రచారంలో పాలుగొనడం జరిగింది.

# చెరువుల పునరుద్ధరణలో తెలంగాణ భేష్..

**తమిళనాడు జియోగ్రఫీ నిపుణుల కితాబు**
**తమిళనాడు 50 ఏండ్లలో చేసిన ఖర్చు తెలంగాణ రాష్ట్రం పదేండ్లలోనే చేసింది**
**'ద్రవిడియన్ ఇన్‌సైట్స్' ప్రకటనను ఖండించి తెలంగాణ కృషికి జేజేలు**
**ఆలోచనను ఆచరణలోకి మార్చిన కేసీఆర్**
**పథకంతో పదేండ్లుగా అద్భుత ఫలితాలు**
**గణనీయంగా పెరిగిన భూగర్భ జలాలు**
**మారిన తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం**



**హైదరాబాద్, మే 5**
తెలంగాణకు జీవనాధారమైన చెరువుల బలోపేతానికి ఉద్యమనేత, స్వరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెచ్చిన 'మిషన్ భగీరథ' చేసిన అద్భుతాలపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో చెరువుల పునరుద్ధరణకు ఇప్పటికే ఎన్నో సంస్థలు కితాబునివ్వగా, తాజాగా తమిళనాడు జియోగ్రఫీ నిపుణులు కూడా కొనియాడారు. 'చెరువుల పునరుద్ధరణలో తెలంగాణే భేష్' అని చాటిచెప్పారు. దేశంలో అత్యధిక చెరువులు కలిగిన రాష్ట్రంగా తెలంగాణే నిలిచిందని స్పష్టం చేశారు. దేశంలో నీటి వనరుల పరిస్థితి ఏమిటి? ఏ రాష్ట్రంలో నీటి వనరులు ఎక్కువ ఉన్నాయి? తదితర అంశాలపై కేంద్ర జల్‌శక్తి శాఖ అధ్యయనం చేసి నిరుడు నివేదిక విడుదల చేసింది. ఇందులోని గణాంకాలను ఆధారంగా చేసుకొని దేశంలోనే అత్యధిక నీటి వనరులున్న రాష్ట్రం తమిళనాడు అని పేర్కొంటూ ద్రవిడియన్ ఇన్‌సైట్స్ సంస్థ ఎక్స్ వేదికగా నిరుడు ప్రకటించింది. తాజాగా ఈ ప్రకటనను తమిళనాడు జియోగ్రఫీ నిపుణులు ఖండించారు. దేశంలోనే అత్యధిక చెరువులు కలిగి ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తున్నదని, ఎందుకంటే ఆ రాష్ట్రం చెరువులను ట్యాంక్‌లుగా వర్గీకరించిందని, తమిళనాడు లేక్స్‌గా పిలుస్తున్నదని వివరించారు. నీటి వనరుల పునరుద్ధరణ కోసం తమిళనాడు 50 ఏండ్లలో చేసిన ఖర్చును తెలంగాణ కేవలం పదేండ్లలోనే చేసి అనేక చెరువులను బాగుచేసిందని కొనియాడారు.

### అపరభగీరథుడి అద్భుత కృషి ఫలితం

ఉమ్మడి రాష్ట్రంలో వలస పాలకుల కుట్రలతో తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయిన గొలుసుకట్టు చెరువులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. పూడిక చేరి, కట్టలు కరిగి, నిల్వ నీరు లేకుండా బోసిపోయాయి. తెలంగాణ పల్లె బతుకు ఛిద్రమై పల్లె జీవనం పట్నాలకు వలస కట్టింది. 'మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల'కే పెద్దపీట వేసి తెలంగాణలో ఉన్న చెరువులను 'మైనర్ ఇరిగేషన్' కింద చూపుతూ ఈ ప్రాంతానికి ఆయువుపట్టులాంటి తటాకాలను వట్టిపోయేలా చేసిన కుట్రలను గుర్తించిన కేసీఆర్, చెరువుల పునరుద్ధరణ అంశాన్నే ఉద్యమ నినాదంగా చేసుకున్నారు. తెలంగాణ ప్రాంత చెరువులు ఎలా నిర్లక్ష్యానికి గురయ్యాయో అనేకసార్లు ప్రజలకు వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తొలి ప్రాధాన్యతగా చెరువుల పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. రాష్ట్రంలో మొత్తం 46,531 చెరువులున్నట్లు లెక్క తేల్చారు. వీటికింద 24.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని నిర్ధారించి ఏటా 20శాతం పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

2015 మార్చి 12న నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివనగర్ పాత చెరువు వద్ద కేసీఆర్ స్వయంగా 'మిషన్ కాకతీయ'కు శ్రీకారం చుట్టారు. నాలుగు దశల్లో రూ.9,155 కోట్లతో 27,627 చెరువులను పునరుద్ధరించారు. ఐదో దశలోనూ మిగిలిన చెరువుల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. చెరువులకు శాశ్వత జలకళను తెచ్చేందుకు ప్రాజెక్టులతో అనుసంధానించారు. మొత్తంగా ప్రాజెక్టు కమాండ్ ఏరియాలోని 20 వేలకు పైగా చెరువులను ప్రాజెక్టులతో లింక్ చేయాలని లక్ష్యం పెట్టుకొని 10వేల చెరువులకు పైగా అనుసంధానం చేసి నదీజలాలతో నింపారు. పదేండులగా మిషన్ కాకతీయ పథకం ఫలితాలు కండ్లెదుట కనిపిస్తున్నాయి. ఆయా చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. గ్రామాల్లో భూగర్భ జలాలు పైపైకి వచ్చాయి. మత్స్య పరిశ్రమ గణనీయ వృద్ధి సాధించింది. జీవాలు, పాడిపశువులకు నీటి కొరత తీరిపోయింది. పూడిక మట్టిని పొలాలకు తరలించడంతో దిగుబడి గణనీయంగా పెరిగింది. ఈ విషయాన్ని అనేక పరిశోధనలు నిగ్గుతేల్చాయి. నీటి వనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకుంది. పల్లెలు పచ్చదనాన్ని పులుముకున్నాయి. ఏటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్ కాకతీయ పథకం పల్లెకు జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిచ్చింది. పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపించింది. అనేక రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకున్నాయి.

# బీజేపీ లో చేరిన బారాస గ్రామశాఖ మాజీ అధ్యక్షులు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
మండలంలోని ఓబుల్ కేశవపూర్ గ్రామంలో బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బారాస గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మిట్ట రాములు,బుర్ర జనార్ధన్,దూసరి సాగర్ గౌడ్ తదితరులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్ హాజరయ్యారు.జొన్న పెల్లి జనార్ధన్ రెడ్డి,మాచర్ల సిద్ధులు,కళ్లెపు సిద్ధులు,ముక్క నరసింగ రావు,కొప్పుల మహేష్,మొక్క చందు,మిట్ట శ్రీనివాసు,బడికే మహేష్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగింది.



# తెలుగు సోయగం

తెలుగు అందం ఈషా రెబ్బా పేరుకు పెద్దగా పరిచయం అవసరం లేదు.. అందం, అభినయం ఉన్నా కూడా అమ్మడుకు ఆఫర్స్ అందని ద్రాక్షలాగా ఉన్నాయి.. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీ అయిన ఈ అమ్మడు గత కొద్ది రోజులుగా సినిమాలు సంగతి ఏమో కానీ సోషల్ మీడియాలో చూపు తిప్పకోనివ్వకుండా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వచ్చింది.. ఇక ఈ మధ్య నెమ్మదిగా అవకాశాలు దక్కించుకుంటూ మళ్లీ బిజీ అవుతుంది. తాజాగా హాట్ అందాలతో విందు చేస్తూ స్టన్నింగ్ పోజులు ఇచ్చింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. తెలుగులో ఎంత అందం ముందున్నా బడా సినిమాలకి మాత్రం పక్క ఇండస్ట్రీ హీరోయిన్లకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. అలా బలైపోయిన హీరోయిన్లలో అచ్చమైన తెలుగమ్మాయి ఈషా రెబ్బా కూడా ఒకరు. అందలోనూ, నటనలోనూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ ఈషాకి బడా సినిమాల్లో మాత్రం ఆఫర్లు రాలేదు.. ఎంత అందాలను చూపించడానికి రెడీ అయిన ఇండస్ట్రీ పెద్దలు పట్టించుకోలేదని తెలుస్తుంది.. ఇక తాజాగా ఈ బ్యూటీ మోడ్రన్ లుక్‌లో ఇచ్చిపడేసింది.. ఇక ఆలస్యం ఎందుకు ఓ లుక్ వేసుకోండి..



# బికినీ బాంబ్

బాలీవుడ్ బ్యూటీ 'దిశా పటానీ' గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. సినిమాల్లో కంటే.. సోషల్ మీడియాలోనే అమ్మడు ఎక్కువ రచ్చ చేస్తుంటారు. ఇన్ స్టాగ్రామ్‌లో చురుగ్గా ఉండే దిశా.. హాట్ హాట్ ఫోటోస్ షేర్ చేస్తూ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తారు. తరచూ బికినీల్లో కనిపిస్తూ మతి పోగొడుతూ ఉంటారు. ఎంతలా అంటే.. బికినీ వేయడంలో దిశా తర్వాతే ఎవరైనా అనేంతలా. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫొటోస్ నెట్టింట హీటు పెంచాయి. దిశా పటానీ ప్రస్తుతం థాయ్ లాండ్‌లో ఉన్నారు. తన స్నేహితులతో కలిసి అక్కడ విహారయాత్రలో ఉన్నారు. హాట్ సమ్మర్‌ను థాయ్‌లాండ్ లోని బీచ్‌లో దిశా ఎంజాయ్ చేస్తున్నారు. బ్రౌన్ కలర్ బికినీ ధరించి సముద్ర తీరంలో సేదతీరారు. ఇందుకు సంబందించిన ఫొటోస్‌ను దిశా తన ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ ఫొటోస్ నెట్టింట వైరల్ అయ్యాయి. దిశా గ్లామర్ కు సోషల్ మీడియా మొత్తం షేక్ అవుతోంది.



# రెజీనా.. ఫ్యాషన్ షో

చెన్నై సోయగం రెజీనా సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కొంగొత్తగా కుర్రాళ్లని ఆకర్షిస్తుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ తప్పనిసరని ప్రూవ్ చేసిన సంద ర్భాలెన్నో. తమిళ సోయగాల్లో తానో స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. బేసిక్ గా కోలీవుడ్ భామలు గ్లామర్ షోకి కొన్ని పరిమితలంటూ మెయింటెన్ చేస్తుంటారు. కానీ రెజీనా మాత్రం ఆ విషయంలో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలుస్తుంది. ఆరంభంలో మడికట్టి కూర్చున్నా! కాలక్రమంలో ట్రెండ్ ని ఫాలో అవుతూ డిజైనర్ దుస్తుల్లో ట్రెండ్ నే సృష్టించే స్థాయికి ఎదిగింది. చేతిలో సక్సెస్ లున్నా లేకపోయినా ఇప్పటికీ మార్కెట్ లో బ్రాండ్ గా కొనసాగుతుందంటే?ఆ క్వాలిటీ కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. తాజాగా మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లూ అండ్ వైట్ కాంబినేషన్ లో అమ్మడి స్టైలిష్ లుక్ ఇంట్రెస్టింగ్. అమ్మడు టాప్ టూ బాటమ్ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత స్టైలిష్ గా తీర్చిదిద్దాయి. హైహీల్స్ ని తలపించేలా షూస్ ధరించింది. నడి నెత్తిన స్పాట్ లైట్ ..బ్యాక్ గ్రౌండ్ బ్యూటీ ప్రతీది రెజీనా బ్యూటీని ఫోకస్ చేస్తున్నాయి. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులు నెట్టింట వైరల్ గా మారాయి. వాట్ ఈజ్ యుర్ టైప్ అంటూ ఫోటోని ఉద్దేశించి ఓ క్యాప్షన్ కూడా పోస్ట్ చేసింది. దీంతో కామెంట్ బాక్సులో నెటి జనుల పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...సో బ్యూటీఫుల్ అంటూ అమ్మడి అందాన్ని పొగడ్తలతో రెట్టింపు చేసేస్తున్నారు.

# గుండె ఆగిపోయేలా ఉంది..

పుష్కర కాలం క్రితం ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా బుల్లితెరకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ కి పదేళ్ల తర్వాత ఈ అమ్మడికి సీతారామం సినిమా తో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కింది. . హీరోయిన్ గా మృణాల్ ప్రస్తుతం సౌత్ లో ఫుల్ బిజీ బిజీగా సినిమాలు చేస్తుంది. తెలుగు లో సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మృణాల్ కి మళ్లీ మంచి పేరు వచ్చింది. కెరీర్ ఆరంభంలో మృణాల్ స్కిన్ షో విషయంలో హద్దులు పెట్టుకుని వ్యవహరించేది. కానీ ఇప్పుడు మాత్రం అలాంటి హద్దులు ఏమీ లేవు అన్నట్లుగా అందాల విందు చేస్తోంది. తాజాగా ఒక షో లో మృణాల్ పాల్గొని చేసిన అందాల విందుకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. నడుము నాభి అందాలను చూపిస్తూ క్లీవేజ్ షో తో మృణాల్ చేసిన షో కుర్రకారుకు ముచ్చెమటలు పట్టించింది అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి.



# శోభితా.. న్యూ స్టిల్స్

తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్ గా ఆఫర్లు దక్కించుకోవడం కష్టం, అది కాకుండా ఉత్తర భారతంలో మన తెలుగు అమ్మాయిలకు చిన్న పాత్రల్లో నటించే అవకాశం వచ్చినా గొప్ప విషయం అనుకుంటున్న సమయంలో మన తెనాలి అమ్మాయి అయిన శోభితా ధూళిపాళ్ల బాలీవుడ్ లో దున్నేస్తుంది. 2013 మిస్ ఇండియా అందాల పోటీల్లో రెండో స్థానం దక్కించుకోవడం ద్వారా బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించిన శోభిత అక్కడ మోడల్ గా కెరీర్ ను ప్రారంభించింది. మోడలింగ్ లో రాణించిన శోభితా ధూళిపాళ్ల 2016 లో అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో వచ్చిన రామన్ రాఘవ్ 2.0 సినిమాలో మొదటి సారి కనిపించింది. మొదట బాలీవుడ్ లో గుర్తింపు దక్కించుకుని ఆ తర్వాత టాలీవుడ్ లో అడుగు పెట్టిన ఈ అమ్మడు వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. కేవలం సినిమాలకు పరిమితం అవ్వకుండా వెబ్ సిరీస్ లు మరియు వెబ్ షో ల్లో కూడా ఈ అమ్మడు సందడి చేస్తూ కన్నుల విందు చేస్తున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ అమ్మడు ప్రముఖ మేగజైన్ కోసం అందాల ఆరబోత ఫోటో షూట్ స్టిల్స్ ఇచ్చి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా బికినీ ధరించి బీచ్ లో ఇసుక తిన్నెలపై పడుకుంటారు. కానీ ఈ అమ్మడు మాత్రం బికినీ ధరించి నులక మంచం పై పడుకుంది. నులక మంచం అనేది చాలా విభిన్నమైనది.. దానిపై బికినీ ధరించి పడుకోవడం అనేది అంతకు మించిన విభిన్నమైన ఆలోచన అంటూ నెటిజన్స్ సరదాగా కామెంట్స్ చేస్తున్నారు.

Sobhita Dhulipala





# అతిచిన్న డ్రెస్‌లో అందాల తార

అలనాటి అందాల తార శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. అద్భుతమైన అందాలు కల్గిన ఈ బ్యూటీ అతిచిన్న డ్రెస్ వేసుకుని అందాలు ఆరబోసింది. అదిరిపోయే ఫోజులు పెడుతూ దిగిన ఈ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు.ధడక్ చిత్రంతో హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది ఈ బ్యూటీ. ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయినా.. జాన్వీకి మంచి పేరు వచ్చింది.ఇక హిందీలో పలు సినిమాలు చేసినా.. శ్రీదేవి రేంజులో మాత్రం స్టార్డమ్ రాలేదు.ఇక శ్రీదేవికి స్టార్డమ్ తెచ్చిపెట్టిన ఇండస్ట్రీ తెలుగు. ఈ ముద్దుగుమ్మ సైతం తెలుగులో అడుగు పెట్టేందుకు సిద్ధమైంది.ఓవైపు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ జూనియర్ శ్రీదేవి జాన్వీ యాక్టివ్ గా ఉంటుంది.తనకు సంబంధించిన ఫొటోలతో పాటు పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకుంటుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేదికగా అతి చిన్న డ్రెస్ వేసుకుని అందాలు ఆరబోసింది.ప్రస్తుతం జాన్వీ కపూర్ షేర్ చేసిన ఈ ఫొటోలు నెట్టింట వైరల్ కాగా.. అంతా తెగ ఆసక్తిగా చూస్తున్నారు.